విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

సీఎం పర్యటనతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా

సీపీఐ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ

విశాలాంధ్ర - చింతపల్లి: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చింతపల్లి పర్యటన వలన గిరిజనులకు ఒరిగిందేమి లేదని కోట్లాది రూపాయలు ప్రజా ధనం వృథా అయిందని సీపీఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు. సోమవారం ఆ పార్టీ జిల్లా నాయకులు జల్లి రాజబాబు, కూడా రాధాకృష్ణ, చంటి బాబులతో కలిసి ఆయన మాట్లాడారు. మన్య ప్రాంతానికి వరాల జల్లు కురిపి స్తాడని భావించిన గిరిజనుల ఆశలపై ముఖ్యమంత్రి నీళ్లు చల్లాడని విమర్శించారు. ఆదివాసులకు నూటికి నూరు శాతం ఉద్యోగ అవకా శాలు కల్పించే జీవో నెంబర్ 3 విషయంలో నోరు మెతపకపోవడం దుర్మార్గమన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణ అనుమతులపై స్పష్టత ఇవ్వకపోవడం, ఆదివాసి ప్రాంతంలో రాజ్యాంగం కల్పించిన గిరిజన చట్టాలు, హక్కుల నిర్వీర్యంపై ప్రజలకు భరోసా కల్పించక పోవడం ముఖ్యమంత్రి నియంతృత్వ పోకడకు నిదర్శనం అన్నారు.

సీఎం సభకు సుదూర ప్రాంతాల నుంచి తీసుకు వచ్చిన ప్రజలకు కనీసం భోజనం పెట్టాలేని దుస్థితిలో ఉండడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత

- ఇద్దరు నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: గంజాయిని అక్రమంగా తరలిస్తున్న ఇద్దరు నిందుతులను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు డిఎస్పీ సుబ్బారాజు తెలిపారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. అనకాపల్లి టౌన్‌పోలీసుస్టేషన్ పరిధిలో జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమాన స్పందంగా ఉన్న వ్యానును అపి తనిఖీ చేయగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. వాహనంతో పాటు అందులో ఉన్న ఒరిస్సాకు చెందిన మనోజ్‌కుమార్, కిషోర్ బెహరలను ప్రశ్నిం చగా ఒరిస్సా నుంచి గంజాయిని తీసుకొని బెంగుళూర్‌కు తరలి స్తున్నట్లు అంగీకరించినట్లు తెలిపారు. ఒరిస్సాలో గంజాయి అమ్మిన వ్యక్తి, బెంగుళురులో గంజాయి కనుగోలు చేస్తున్న వ్యక్తుల వివరాలు తీసుకున్నామని తెలిపారు. వారిని కూడ త్వరలోనే అరెస్ట్ చేస్తామని అన్నారు. ప్రస్తుతం అదుపులో ఉన్న ఇద్దరు నిందుతులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా కోత్తకోట, కోటపాడు సర్కిల్ పరిదిలో గంజాయి అక్రమ రవాణకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి అడ్డుకట్ట వేస్తున్నామని తెలిపారు. విలేకరుల సమవేశంలో ఇన్‌చార్జి సిఐ రవికుమార్, ఎస్ఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కోటవురట్ల: సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండలంలో టి.జగ్గంపేట గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల సీపీఐ కార్యదర్శి సింగంపల్లి నాగేశ్వరరావు, సీపీఐ నాయకులు, కార్యకర్తల సమక్షంలో జెండాను ఆవిష్కరించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ నిరంతరం పోరాటాలు చేస్తూ బడుగు, బలహీన వర్గాల హక్కులను కాపాడుతున్న ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు. టి.జగ్గంపేట, కే.వెంకటాపురం, కైలాసపట్నం గ్రామాలకు చెందిన నిరుపేదలు సాగులో ఉన్న బంజరు భూములకు తక్షణమే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, గొర్లె రాజబాబు పలువురు సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

రావికమతం: రావికమతం మండలం జి.జీడిపల్లి గ్రామంలో సోమవారం సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సీపీఐ మండల కార్యదర్శి జోగిరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ

కార్యక్రమం గోగం సీతారామయ్య చేయగా వ్యవసాయ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు శివలంక కొండలరావు మాట్లాడారు. సీపీఐ పార్టీ స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుండి నిరంతరం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటోందన్నారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సేనాపతి శ్రీను, పి.శ్రీను, జోగారావు, కుంచంగి శ్రీను, పి.శివ పాల్గొన్నారు.

చోడవరం: సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చోడవరం నియోజకవర్గం బుచ్చయ్యపేట మండలం వడ్డాది గ్రామంలో సీపీఐ జెండాను జిల్లా కార్యవర్గ సభ్యుడు కామ్రేడ్ రెడ్డిపల్లి అప్పలరాజు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ రెడ్డిపల్లి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ప్రజా

సంక్షమమే ధ్యేయంగా ఎనలేని పోరాటాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రావాడ. వరహాలు, వట్రి సూరిబాబు, గనివాడ రాము, రావాడ రాము, సీపీఐ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ: గొలుగొండ మండలం గింజర్తి, తాళ్ల చీడికాడ గ్రామంలో సీపీఐ ఆవిర్భావ దినోత్సవం ఘన

ంగా నిర్వహించారు. ముందుగా సీపీఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మండల సీపీఐ కార్యదర్శి మేక భాస్కరరావు, సహాయ కార్యదర్శి జి.రాధాకృష్ణ మాట్లాడుతూ దోపిడీదారులకు, పెత్తందారులకు వ్యతి రేకంగా నిరంతరం పోరాటాలు చేసేది సీపీఐ మాత్రమే నన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి కె.రాంబాబు, టి.బాలరాజు, ఏఐవైఎఫ్ సిహెచ్ భరత్ కుమార్, కె.అప్పలనాయుడు, ఎన్.నాయుడు, ఎన్.దేముడు, కే.లక్ష్మణరావు, దుర్గ, కళావతి, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మాకవరపాలెం: దోపిడీదారులకు, పెత్తందారులకు వ్యతిరేకంగా నిరంతరం సీపీఐ పోరాటాలు చేస్తుందని సీపీఐ అనకాపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బాలేపల్లి వెంకటరమణ అన్నారు. మండలంలో రాజుపేట గ్రామంలో సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్టీ అరుణ పతాకాన్ని సీపీఐ మండల కార్యదర్శి కామ్రేడ్ చినరాజు

ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలేపల్లి మాట్లాడుతూ దేశంలో దోపిడీ ఉన్నంతకాలం సీపీఐ నిరంతరం బ్రతికే ఉంటుం దన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజాధనాన్ని ఖూనీ చేస్తున్న ప్రభుత్వాలపై నిరంతరం ఉద్యమ పోరాటాలు చేస్తూనే ఉంటుం దన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు, జిల్లా సమితి సభ్యులు సత్యవతి, బంగారయ్య పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెదగంట్యాడ: ప్రజల పక్షాన సీపీఐ రాజీలేని పోరు సాగిస్తోందని సీపీఐ గాజువాక నియోజక వర్గ కార్యదర్శి కసిరెడ్డి సత్యనారాయణ అన్నారు. సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సోమవారం గంగవరంలో ఘనంగా జరిగింది. సీపీఐ సీనియర్ నాయకులు పల్లేటి పోలయ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ వేడుకలకు కసిరెడ్డి సత్యనారాయణ హాజరై మాట్లాడారు. సీపీఐ గత 99 సంవత్సరాలుగా ప్రజల పక్షాన నిరంతరం పోరు సాగిస్తోందని అన్నారు. నిజాం పాలకులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేసిన ఘనత సీపీఐకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కె.పోతన్న, జి.ఆనంద్, కెంగువ అచ్యుతరావు, వై..నందన్న, పి.దుర్గారావు, సోమేష్, మాధవరావు, ఎరిపిల్లి దానయ్య, మహిళలు పెంటమ్మ, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ సంబరాలు

విశాలాంధ్ర - మల్కాపురం: సెయింట్ ఆన్స్ కళాశాలలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి. ఫాదర్ ప్రదీప్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు చారిత్రక పురుషుడని, అతడి జననంతో చరిత్రకు కాలాన్ని నిర్ణయించారని ఆయన అన్నారు. పాపులను రక్షించడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన యేసు క్రీస్తు జీవితం ప్రేమ, శాంతి, కరుణలకు ప్రతీక అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి తదితరులు పాల్గొన్నారు. ఇటీవల జీవన సాఫల్య పురస్కారాన్ని పొందిన ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మిని సత్కరించారు.

జి.మాడుగుల: క్రీస్తు జీవితం అనుసరణీయమని ఈ ప్రపంచానికి శాంతి సందేశం ఇచ్చిన మహనీయుడని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు, జి.మాడుగుల జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండలం రచ్చపల్లి చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుక్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ప్రభాకర్ ప్రజలు పాల్గొన్నారు.

పాయకరావుపేట: మండలంలోని శ్రీరాంపురం గ్రామం వద్ద ఉన్న ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ చర్చి పాస్టర్ ప్రేమదాస్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ జగతా శ్రీనివాస్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమా స్వరూపి మినిస్ట్రీస్ ట్రస్ట్ ద్వారా మినిస్ట్రీ నాయకురాలు లిల్లీ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. 13మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి నెలకు సరిపడే రూ.2వేలు విలువైన బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. అలాగే మండలంలోని కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగోలేని నలుగురు నిరుపేద కుటుంబాలకు నెలకు రూ.2వేలు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ప్రకటించి నగదు పంపిణీ చేశారు. ఆర్థిక సహాయాన్ని ప్రతీ నెలా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ప్రేమకుమార్, ప్రశాంత్, అభిషేక్, స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడిగా కర్రి ధర్మారావు

విశాలాంధ్ర - యస్.రాయవరం: ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడిగా కర్రి ధర్మారావు ఎంపికయ్యారు. అనకాపల్లిలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో గుర్రాజుపేట మండల పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న కర్రి ధర్మారావును జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా ఎస్.దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులుగా వై.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిల్‌గా ఎస్.సన్యాసినాయుడు, డి.కొండలరావు, పి.వెంకట గణేష్, ఆర్.వరహాల దొర, కే.శ్యామ్ కుమార్, కే.శ్రీనివాసరావు, డి. నూకేశ్వరరావు, ప్రాతిమా బేగం, బి.విజయ వాణిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నిక పట్ల సంఘం సీనియర్ నాయకులు వెంకటపతి రాజు (వేణు), తామరన త్రినాధరావు, వెంకట సూరి తదితరులు అభినందించారు.

ఫార్మా యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - పరవాడ: చెరువుల్లోకి రసాయన వ్యర్థ జలాలను విడిచిపెడుతున్న ఫార్మా కంపెనీ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు బొద్దపు చిన్నారావు డిమాండ్ చేసారు. పరవాడ పెద్దచెరువు వద్ద ఆయకట్టు రైతుల నిర్వహిస్తున్న నిరసన దీక్షలు16వ రోజుకు చేరుకుంది. సోమవారం చిన్నారావు దీక్షా శిబిరాన్ని సంధర్శించి రైతులకు మద్దతు ప్రకటించారు. ఈ సంధర్భంగా చిన్నారావు మాట్లాడుతూ శుద్దిచేయని ఫార్మా వ్యర్థ రసాయనాలను అక్రమంగా చెరువుల్లోకి విడిచి పెట్టడం వలన మత్స్య సంపద నాశనమవుతోందని ఆవేదన వ్యక్తం చేసారు. చెరువు

నీరు కలుషితమై పండల పండటంలేదని, పాడి పరిశ్రమ కూడా తీవ్ర-నష్టం వాటిల్లుతోందని పేర్కొన్నారు. రైతులు ఎస్ఎస్ నాయుడు, గోపి, పైలనాయుడు, జి.శ్రీనివాసరావు,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ర్యాగింగ్ వ్యతిరేక కమిటీ సభ్యుడుగా చిన్నిబాబు

విశాలాంధ్ర - పాయకరావుపేట: తమిళనాడు రాష్ట్రం తిరు వారూరులోని కేంద్రీయ విశ్వవిద్యాలయం ర్యాగింగ్ వ్యతిరేక కమిటీ సభ్యుడుగా పాయకరావుపేటకు చెందిన కాలింత చిన్నిబాబు నియ మితుల య్యారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఎం.కృష్ణన్ అధ్యక్షుడిగా ఉండే కమిటీలో అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు సభ్యులుగా ఉంటారు. విద్యార్థి విభాగం నుండి సభ్యుడుగా ఎంపికైన చిన్నిబాబు విశ్వవిద్యాలయంలో ఎమ్మెస్సీ ఆఖరి సంవత్సరం చదువుతున్నాడు. కమిటీ సభ్యుడుగా ఏడాది కాలంపాటు పదవి ఉంటుందని, ర్యాగింగ్ నిరోధానికి తన వంతు కృషి చేస్తానని చిన్నిబాబు తెలిపారు.

నేడు అడ్మిన్ బిల్డింగ్ ముట్టడి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: జిందాల్‌తో చేసుకున్న ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం అడ్మిన్ బిల్డింగ్ ముట్టడి నిర్వహించనున్నట్టు స్టీల్ సీఐటీయూ గౌరవాధ్యక్షులు అయోధ్యరామ్ తెలిపారు. స్టీల్ సీఐటీయూ కార్యకర్తల సమావేశం ప్లాంట్‌లోని సిఎంఎస్ కేథరిన్ పాయింట్ వద్ద నిర్వహించారు. అయోధ్యరామ్ మాట్లాడుతూ విశాఖ స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం మొండిగా జిందాల్‌తో ఒప్పందం చేయడం తగదన్నారు. కార్యక్ర మంలో స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్, కార్యకర్తలు పి.శ్రీనివాసరాజు, కె.గంగాధర్, కెవి సత్యనారాయణ, బిఎన్ మధుసూదన్, విడివి పూర్ణచంద్రరావు, సూర్యనారాయణ, రమణమూర్తి, ముత్యాల నాయుడు, ఈ.లోకేష్ పాల్గొన్నారు.

పండగరోజు పట్టువీడని అంగన్వాడీలు

విశాలాంధ్ర - పరవాడ: తమ న్యాయమైన డిమాండ్లను పరిష్క రించాలని కోరుతూ మండల కేంద్రం పరవాడలో అంగన్వాడీలు నిర్వహిస్తున్న సమ్మె సోమవారానికి 14వ రోజుకు చేరుకుంది. ఈ మేరకు అంగన్వాడీలు సమ్మె శిబిరంలో క్రిస్మస్ కేక్ కట్‌చేసారు. తమ సమస్యలను పరిష్కరించేలా సీఎం జగన్మోహన్‌రెడ్డికి మంచి బుద్ధి ప్రసాదించాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా నాయకురాలు సిహెచ్ దేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు ఎస్.పార్వతి, కే.లక్ష్మి, కృష్ణవేణి, ముత్యాల రాణి, దేవి, నీలిమ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం వార్షికోత్సవం

విశాలాంధ్ర - భీమిలి: శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం భీమిలి శాఖ 22వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. డాక్టర్ ఉమర్ ఆలీషా మాట్లాడుతూ ఈ జన్మలో సద్గురు ప్రసాదించిన మార్గంలో ప్రయాణించి, వారు తెలియజేసిన జ్ఞానాన్ని పొంది తరించినప్పుడు మోక్షాన్ని పొందవచ్చు అన్నారు. సభ్యుల సహకారంతో 42 మంది వృద్ధులు ఒక్కొక్కరికి ఐదు కేజీల బియ్యం నిత్యావసర వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్.టి.వి.వర్మ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ కందుకూరి మంగరాజు వర్ధంతి

విశాలాంధ్ర - ఎటపాక: ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో సీపీఐ నాయకులు, మాజీ సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, స్వర్గీయ అమరజీవి కామ్రేడ్ కందుకూరి మంగరాజు వర్ధంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. ముందుగా ఆయన స్థూపం వద్ద కుటుంబ సభ్యులు, ఆయన సోదరులు కందుకూరి సూర్య నారాయణ, సీపీఐ నాయకులు నివాళులర్పించారు. కందుకూరి నిత్యం ప్రజా సమస్యలపై పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం ఎంపీటీసీ కంటే రాజు, భద్రమ్మ, సీపీఐ మండల కార్యదర్శి ఎలీషాల నాగరాజు, సహాయ కార్యదర్శి వాసం రాము, వాళ్లభనేని సత్య నారాయణ, పూసా రాఘవులు, వరదా బ్రహ్మం, ములిశెట్టి శ్రీను, మునునూరి వెంకన్న బాబు, పసుపులేటి ముతయ్య, పిడియాలా రంగమ్మ, గడ్డం దుర్గ, ఏడిద సుబ్బారావు, సత్య రాజు, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అసమానతలకు మూలం మనువాదమే

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: దేశంలో సామాజిక అసమానతలకు మూలం మనువాదమేనని దళిత హక్కుల సమాఖ్య అధ్యక్షుడు కొత్తపల్లి వెంకటరమణ స్పష్టం చేశారు. సమాఖ్య ఆధ్వర్యంలో నగరంలోని మద్రిపాలెంలో గల అంబేద్కర్ భవన్ వద్ద మను ధర్మ శాస్త్ర దహన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 96 ఏళ్ల కిందట 1927 సం. డిసెంబర్ 25న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మనుధర్మ శాస్త్రాన్ని దహనం చేశారని పేర్కొన్నారు. భారత సమాజాన్ని నాలుగు వర్ణాలుగా సూత్రీకరించి వేల కులాలుగా మనుస్మృతి కారణమని తెలిపారు. కార్యక్రమంలో మాకవరపాలెం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కొరివి సుందర్‌రావు, దళిత విముక్తి రాష్ట్ర కన్వీనర్ సుర్ల వెంకటరమణ, దళిత విముక్తి ప్రతినిధులు బంకపల్లి అప్పారావు, సన్యాసమ్మ, భీమసేన వార్ గుడివాడ అప్పారావు, రవికుమార్, భారత బచావో ఎస్సార్ వేమన, భారత నాస్తి సమాజం నూకరాజు, విజ్ఞానంద్ , రాం ప్రభు, బాంసెఫ్ రాంజీ, బిఎస్ఐ దుర్గారావు, ఎస్సీ ఎస్టీ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ వేణు, అనకాపల్లి దళిత నాయకులు కంకణాల శ్రీను, దళిత సేన వసంత అప్పారావు, నగరి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జనసైనికులతో ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - వి.మాడుగుల: జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతీ జనసైనికులు పని చేయాలని మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ కోరారు. మాడుగుల మండలం అవురువాడ వీరనారాయణం గ్రామంలో 14 గ్రామాలకు చెందిన జనసైనికులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో జనసేన, టిడిపి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుమ్మడి శ్రీరామ్, రొబ్బా మహేష్‌తో పాటు నాయకులు గుట్రెడ్డి శివాజీ, జనసైనికులు రిషి, గంగాధర్, శ్రీను, మహేష్, తాటికొండ రామకృష్ణ, గళ్ల గణేష్, కెమిశెట్టి గణేష్, చింతలూరు మూర్తి, సాయి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - హుకుంపేట: అరుకు నియోజకవర్గంలోని హుకుంపేట మండల కేంద్రం వేదికగా ఈ నెల 29న నిర్వహిస్తున్న సామజిక సాధికార బస్సు యాత్రను నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేసి విజయవంతం చేయాలని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎంపిపి చాంబర్ వద్ద మండల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పార్టీ శ్రేణులతో ఎంపీపీ కూడా రాజుబాబు అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామజిక సాధికార బస్సు యాత్ర విజయవంతానికి సంబంధిత నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ రేగం మత్స్యలింగం, రాష్ట్ర ప్రదాన కార్యదర్శి చెట్టి వినాయ్, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కే.రామకృష్ణా, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు దర్మయ్య దొర పాల్గొన్నారు.

నూకాంబికను దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జడ్జి

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి: ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు గవరపాలెం వేంచేసి ఉన్న శ్రీ నూకాంబిక అమ్మవారిని తెలంగాణ హైకోర్టు జడ్జి ఎం.జి. ప్రియదర్శిని సోమవారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ ఈవో బందారు ప్రసాద్ స్వాగతం పలికి అమ్మవారి ఆలయంలో వేదపండితులతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు దాడి జయవీర్ ఉన్నారు.

ఘనంగా వాజపేయ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం బివివి కల్లాలు రోడ్డులో బీజేపీ అధ్యక్షుడు మీసాల రాము నాయుడు ఆధ్వర్యంలో మాజీ ప్రధానమంత్రి వాజపేయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజపేయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, గండ్రేడ్డి వెంకటరావు, ఉప్పాడ కృష్ణ, శివ, నిమ్మకాయల అప్పలరాజు, మహిళా మోర్చా నాయకులు మీసాల వెంకట లక్ష్మీ, కుమారిలు పాల్గొన్నారు.

పెందుర్తి: మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయ్ నేటి రాజకీయ నాయకులకు స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తారని బీజేపీ పెందుర్తి అసెంబ్లీ నియోజకవర్గం కన్వీనర్ గొర్లె రాము నాయుడు అన్నారు.

వాజ్‌పేయి 99వ జయంతి సందర్భంగా జీవీఎంసీ 96వ వార్డులో గల బిజెపి కార్యాలయంలో ఆయన చిత్రపటానికి రామునాయుడు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాజ్‌పేయి పాలన దేశానికి స్వర్ణ యుగమని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే జీవీఎంసీ 93వ వార్డులో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డి జయరాజు ఆధ్వర్యంలో వాజ్ పేయి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.

స్తంభించిన ట్రాఫిక్

విశాలాంధ్ర - సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయం భక్తులతో కిటకిట లాడింది. అధికారులు ఊహించని విధంగా భక్తులు దర్శనానికి రావడంతో కొంత ఇబ్బంది పడ్డారు. అదేవిధంగా ఘాట్ రోడ్ కొండపై నుండి కొండ కింద వరకు భారీగా వాహనాలతో నిండి ట్రాఫిక్ జామ్ అయింది. కార్యనిర్వహణ అధికారి ఎస్.శ్రీనివాస్ మూర్తి తమ సిబ్బందికి తగు తగు ఏర్పాట్లు చేయమని ఆదేశించారు.

శ్రీరాముని అక్షింతల ఊరేగింపు

విశాలాంధ్ర - పద్మనాభం: శ్రీనివాస సేవా సంఘం ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని అక్షింతలు బొత్స పేట గ్రామం రామాలయం నుండి రేవిడి పంచాయతీ రౌతుల పాలెం గ్రామం రామాలయానికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస సేవా సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రతి భారతీయుడు, ప్రతి హిందువుకు అయోధ్యలో రామ మందిరం కట్టడం ఇప్పటివరకు ఒక కలగా ఉండేదని ఆ కల జనవరి 22 నుంచి తీరబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కోన సన్యాస నాయుడు, ఉపాధ్యక్షుడు పొంద్రంగి సత్యం నాయుడు, సంఘం మాజీ అధ్యక్షుడు పతివాడ ఇంద్రరావు, ఉపాధ్యక్షుడు మరగడ చిరంజీవి, సభ్యులు తోగురోతు పైడినాయుడు, కోన రామకృష్ణ, ఒమ్మి పైడినాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
➡ విశాఖపట్నం
➡ అనకాపల్లి
➡ అల్లూరి సీతారామరాజు

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-రాంబిల్లి: మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేట గ్రామంలో గల చర్చిలో చర్చ్ ఫాదర్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పాల్గొన్న మాజీ డిసిసిబి చైర్మన్ యువి సుకుమార్ వర్మ, నియోజకవర్గ శాసనసభ్యులు యువి రమణ మూర్తి రాజు(కన్నబాబు) తన సొంత నిధులతో సమకూర్చిన నూతన వస్త్రాలను కానుకలుగా సుకుమార్ వర్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దూళి నాగరాజు, ఎంపీపీ జి.శిరీషా, శ్రీనుబాబు, గ్రామ సర్పంచ్ వానపల్లి అరుణ లత, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండల కేంద్రంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆదివాసీ ప్రభావిత

ప్రాంతం చర్చిలో ఫాస్టర్ సుబ్బారావు అధ్వర్యంలో కేక్‌ను కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్లు తిమోతి, ప్రభాకర్‌రావు, సంఘ పెద్దలు శ్రీను, సుబ్బారావు, సత్తిబాబు, భీమ్ బాబులు పాల్గొన్నారు.

వి.ఆర్.పురం: క్రిస్టమస్ పర్వదినం సందర్భంగా మండల ఎంపీపీ కారం లక్ష్మి మండలంలోని రామవరం లక్ష్మీనగరం చొప్పల్లితోపాటు మండలంలోని అన్ని చర్చిలను సందర్శించి క్రిస్టియన్ సోదరీ సోదరులకు, పాస్టర్లకు, సంఘ సభ్యులకు మండల ప్రజలకు క్రిస్టిమస్ శుభాకాంక్షలు తెలిపారు. రామవరం

చర్చిలోని పులి ధూలయ్య చర్చి పాస్టర్ ఆధ్వర్యంలో కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు, మండల కమిటీ సభ్యులు కారం సుందరయ్య, మురళి, పులి బోజ్జి, పులి కన్నయ్య, ఎస్ఎఫ్ఐ నాయకులు కుంజా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం: క్రిస్మస్ పండగ నర్సీపట్నంలో వాడవాడల ఘనంగా జరిగింది. ఆదివారం తెల్లవారుజాము క్రైస్తవ సోదర

సోదరీమణులు అంతా చర్చలకు బయలుదేరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలో సిబిఎం కాంపౌండ్ సమీపంలో ఉన్న ఏబిసి చర్చిలతోపాటు బొడ్డేపల్లి ఆర్సిఎం స్కూల్ శారద నగర్ మాప్రే చర్చ్ వేరే టాకీస్ దగ్గరలో ఉన్న చర్చలన్నీ క్రైస్తవులతో కిటకిటలాడాయి. చర్చి ప్రెసిడెంట్ జోన్స్ అమృతవల్లి సంఘ కాపరి కెనడి ఆధ్వర్యంలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

పాయకరావుపేట: మండలంలోని అరట్లకోట ఎఎంబి చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘ విశ్వాసులు ఆలయానికి విచ్చేసి ఏసుక్రీస్తు ప్రార్థనలు నిర్వహించారు. యువతీ, యువకులు క్రిస్మస్ గీతాలు ఆలపించారు. విద్యార్థులు పలు

సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఏసుక్రీస్తు జన్మదినం గురించి చర్చి పాస్టర్ కె.సుధాకర్‌రాజు వాక్య సందేశాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

ఎటపాక: ఎటపాక మండలం వినాయక పురం, గౌరీదేవిపేట, నెల్లిపాక, మెదువాయి, గన్నవరం, కృష్ణవరం, నల్లకుంట, నందిగామ, గుండాల, కన్నాయిగుడెం, కాపుగొంపల్లి గ్రామాల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినాయక పురంలోని క్రీస్తు మందిరం పాస్టర్ రెవ పాల్ రాజు ఆధ్వర్యంలో

ప్రార్థనలు జరిపారు. గన్నేరుకోయ్యలపాడు జీస్ ఈ ఎల్ సి చర్చి పాస్టర్ ఏలీయా ఆధ్వర్యంలో, గౌరీదేవిపెట ఏసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ పాస్టర్ నవీన్ లాజరస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

పద్మనాభం: పద్మనాభం మండలంలోని పంచాయతీల్లో పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తును స్మరించుకుంటూ బైబిల్‌ను పఠిస్తూ ఏసుక్రీస్తు చరిత్రను జనులకు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ అహింస, శాంతి, సహాయం, సహకారం, దానగుణం క్షమాగుణం, మంచి వ్యక్తిత్వం కలిగి ఉండాలని జనులందరికీ మంచి జరగాలని ప్రార్థన చేశామని పాస్టర్ విక్టర్ అన్నారు. ప్రతి చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించుకుని పలువురు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

అయోధ్య రామ మందిరం అక్షింతలు పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం: జనవరి 22వ తేదీన ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అయోధ్య రామ మందిరం విగ్రహ ప్రతిష్టాపన వేళ ప్రతి గ్రామంలో సీతారాముల అక్షింతలు అందరికీ అందే విధంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఆనందపురం మండలంలో పలు పంచాయతీలకు అయోధ్య భవ్య రామ మందిరం అక్షింతలను పంపిణీ చేశారు. బంటుపల్లి వారి కల్లాలకు చందక సత్యనారా యణ రేవతి దంపతులు అక్షింతలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు రౌతు నాగరాజు, ఆర్ఎస్ఎస్ ప్రముఖులు తమ్మిన అప్పలరాజు, సారిక విజయకుమార్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

నేడు హైస్కూల్లో ఆడుదాం ఆంధ్ర క్రీడలు ప్రారంభం

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలో మంగళవారం ఉదయం 10 గంటలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొదటిగా ఆడుదాం ఆంధ్ర క్రీడలు కార్యక్రమం ప్రారంభోత్సవానికి భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు, విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున హాజరవుతారని మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న మండల పార్టీ నాయకులందరూ కూడా హాజరు కావలసిందిగా పిలుపునిచ్చారు.

నేటి నుంచి ఆడుదాం ఆంధ్రా

విశాలాంధ్ర - జీకేవీధి: ఈ నెల 26 నుంచి నిర్వహించే ఆడుదాం ఆంధ్రా ఆటల పోటీలను విజయవంతం చేయాలని జీకేవీధి ఎంపిడిఓ ఉమామహేశ్వరరావు తెలిపారు. మండలంలోని తీములబంద గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌తో ఈ కార్యక్రమం ప్రారంభమౌతుందన్నారు. మండలంలో ఇప్పటి వరకు క్రికెట్‌కు 64 టీములు, బ్యాడ్మింటన్‌కు 47 టీములు, వాలీబాల్ 136 టీములు, కబడ్డీ 15 టీములు, ఖోఖో 3 టీములు నమోదు చేయించుకోవడం జరిగిందన్నారు. కావున ఈ పోటీలను జయప్రదం చేయాలని కోరారు.

క్రిస్మస్ కేక్ కట్ చేసిన అంగన్వాడీలు

విశాలాంధ్ర - జీకేవీధి: తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న అంగన్వాడీ సోమవారం క్రిస్మస్ కేక్ ను కట్ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యునియాన్ నాయకులు వెంకటి మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరిం చాలని 14 రోజులుగా నిరసన చేస్తున్నా సీఎం జగన్ పట్టించు కోవడం లేదని ఆరోపించారు. అంగన్వాడీలపై చిన్న చూపు చూపడం తగదన్నారు. తక్షణమే తమ డిమాండ్లు పరిష్కరించాలని ఆదుకోవాలని కోరారు.

ఇండియన్ కోస్ట్ గార్డ్‌తో అమెజాన్ ఇండియా ఎంఓయూ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: మాజీ సైనిక సిబ్బందికి కంపెనీలోని వివిధ విభాగాలలో పని చేసేందుకు, తన నిబద్ధతకు అనుగుణంగా కలుపుకొని పనిచేసే వర్క్‌ప్లేస్‌ను అందించేందుకు అమెజాన్ ఇండియా నేడు రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని ఇండియన్ కోస్ట్ గార్డ్‌తో ఒక అవగాహన ఒప్పందాన్ని కుదు ర్చుకుంది. అమెజాన్ ఇండియాలో, తన వర్క్‌ఫోర్స్‌లో వైవిధ్యం, సమానత్వం, చేరికపై స్థిరమైన దృష్టిని కలిగి ఉంది. సైనిక అను భవజ్ఞులు, సామాజిక శ్రేణులకు చెందిన విభిన్న ప్రతిభా వంతులపై దృష్టి కేంద్రీకరించే ప్రయత్నాలతో సహా ప్రతిభ కలిగిన అన్ని సముదాయాలలో అవకాశాలు, వనరులకు సమానమైన లభ్యతను అందించడంలో కంపెనీ నిబద్ధత కనబరుస్తుంది. గత కొన్నేళ్లుగా, వర్క్‌ఫోర్స్‌లో వైవిధ్యం, సమానత్వం మరియు చేరికను తీసుకు వచ్చేందుకు అమెజాన్ ఇండియా పలు కార్యక్రమాలను ప్రారంభించింది. ఆగస్టు 2019లో అమెజాన్ ఇండియా భారతదేశం వ్యాప్తంగా కంపెనీ ఫుల్‌ఫిల్ నెట్‌వర్క్‌లో సైనిక అనుభవజ్ఞులు, వారి జీవిత భాగస్వాములకు వందలాది అవకాశాలను సృష్టించేందుకు మిలిటరీ వెటరన్స్ ఎంప్లాయ్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది.

అంగన్వాడీలకు శిలువ వేస్తున్న సీఎం జగన్

వినూత్న రీతిలో అంగన్వాడీల నిరసన

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: అంగన్వాడి సమ్మె 14వ రోజుకు చేరుకుంది. క్రిస్మస్ పండుగ రోజు కూడా అంగన్వాడీలపై ఈ ముఖ్యమంత్రి కరుణించడం లేదని అంగన్వాడీలకు సిలువ వేస్తున్నారని వినూత్న రీతిలో చూపించి నిరసన తెలియజేశారు. ఒకవైపు దయ, కరుణ, జాలికి మారుపేరైన జీసస్ క్రైస్ట్ యొక్క బోధనలను మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అను సరిస్తారని, మరోవైపు బతకలేక వేతనాలు పెంచమన్న అంగన్వాడీల పట్ల కఠినమైన వైఖరిని అవలంబిస్తు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రకమైన కఠిన వైఖరిని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్, విశాఖ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తో ందన్నారు. క్రిస్మస్ రోజైనా ముఖ్యమంత్రి జగన్ కఠిన హృదయం కరిగి, వేతనాలు పెంచే విషయం, గ్రాట్యుటీ ఇచ్చే విషయంలో ఒక నిర్ణయం తీసుకుంటారని తాము ఎంతో ఆశగా ఎదురు చూసామని, ముఖ్యమంత్రి ఏమాత్రం స్పందన లేకుండా ఉన్నారన్నారు. ఇప్పటికైనా ముఖ్య మంత్రి స్పందించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా మరింత ఉధృతంగా చేపడతామని హెచ్చరి స్తున్నామన్నారు. ఈ ధర్నా కార్యక్రమానికి పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మి, ఐఎస్‌టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కేఎస్‌వి కుమార్, ఏపీఎస్ఆర్టీసీ ఎన్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీత లక్ష్మి తమ మద్దతును తెలియజేశారు. ఈ సమ్మె శిబిరంలో క్రిస్మస్ కేట్ కేక్ కటింగ్ చేశారు. ఈ కార్యక్రమానికి యూనియన్ జిల్లా గౌరవఅధ్యక్షురాలు పి.మణి, అధ్యక్షురాలు వై.తు లసి, అర్బన్ అధ్యక్షురాలు కే.నూక రత్నం, నాయకులు ఈశ్వరమ్మ, రాధారాణి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని పట్టి పీడిస్తున్న శని జగన్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: చంద్రబాబుకి పదవులు కొత్త కాదు ఆయన రికార్డును ఎవ్వరూ బద్దలు కొట్టలేరు, ఆయన ఆలోచన అంతా తెలుగు ప్రజల గురించే అని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. సోమవారం ఉదయం వీజేఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పులివెందుల నియోజకవర్గంలో అభివృద్ధి అనేది శూన్యమన్నారు. ఈ నాలుగున్నర ఏళ్లలో పులివెందులలో ఉన్నవి పడగొట్టడం, పెట్టడం ఇవి తప్ప స్థిరంగా ఒక్క పని కూడా సక్రమంగా సైకో జగన్ చేయలేదన్నారు. విలేకరుల సమావేశంలో విశాఖ పార్లమెంటు కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, డాక్టర్ వపూర్ నికుంజ్, బిసి సెల్ నాయ

కులు దువ్వి పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కే.ఏ.పాల్‌ను కలిసిన బి.వి.రామ్

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే.ఏ.పాల్‌ను తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ స్వయంగా కలుసుకొని క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేశారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కానిస్టేబుల్ మృతి

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని ఏకవారిగూడెం మూలమలుపు వద్ద ఎదురెదురు వాహనాలు ఢీకొని ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ సున్నం వెంకటేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్వగ్రామైన కుంటకు వచ్చి కొడుకు పుట్టిన రోజు జరుపుకు నేందుకు కుంటలో బట్టలు తీసుకుని గొల్లపల్లి-కిష్టారం మోటర్ సైకిల్‌పై ఉండగా ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. రెండో ద్విచక్ర వాహనంలో వస్తున్న

చింతూరు మండలం సిరసన పల్లి గ్రామానికి చెందిన మీడియం దూలయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. దూల య్యను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా చతిస్గడ్ కానిస్టేబుల్ సున్నం వెంకటేష్ మృత దేహాన్ని చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా వాజ్‌పేయ్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - చింతూరు: అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని పెద్ద సీతనపల్లి గ్రామంలో బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న వాజ్‌పేయ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు డివిఎస్ఎస్ రమణారెడ్డి (చిట్టిబాబు) ఆధ్వర్యంలో పెద్ద సీతనపల్లి గ్రామంలో 30 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సవలం వీర్రాజు, కారం ముత్తయ్య, సవల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ: బిజెపి మండల అధ్యక్షులు చంద్ర

గౌరినాయుడు ఆధ్వర్యంలో ఘనంగా స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి జయంతి వేడుకలు జరిగాయి. ఏ ఎల్ పురం గ్రామంలో బిజెపి నాయకులు నర్సీపట్నం నియోజకవర్గ సహ కన్వీనర్ వెలగా జగన్నాథం, జిల్లా నాయకులు పల్లా రమణ యాదవ్, అల్లూరి జిల్లా నాయకులు అరిమల రాజు, రి మల చంద్రరావు, కొల్లి దుర్గాప్రసాద్, జగదీష్‌లు పేదలకు దుప్పట్లు, నిత్యావసరాలు పంపిణీ చేశారు.

హుకుంపేట: మండల కేంద్రంలో బిజెపి మాజీ ప్రధానమంత్రి అటల్ బీహార్ వాజపేయి జయంతి సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కాకినాడ కార్పొరేటర్ లక్ష్మీ ప్రసన్న సోమవారం జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన మనిషిగా రాజకీయ దృఢ సంకల్పం కలిగిన వ్యక్తిగా

ముద్ర వేసుకున్నారన్నారు. ప్రధానమంత్రి సడక్ యోజన పథకం కింద మారుమూల ప్రాంతాల్లో సైతం రహదారుల సౌకర్యం కల్పించి బృహత్తర పథకాలు ప్రవేశపెట్టి ప్రజలు మన్ననలు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పాంగిరాజు రావు, నాయకులు మండల అధ్యక్షులు వంతాల గాసన్న, తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ

విశాలాంధ్ర - పెందుర్తి: ఆటో డ్రైవర్లకు అన్నివిధాలా అండగా ఉంటానని పెందుర్తి మాజీ జడ్పిటిసి సభ్యుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త కంచిపాటి కాశీ విశ్వనాథ నాయుడు అన్నారు. సోమవారం జీవీఎంసీ 96వ వార్డు పెందుర్తి జంక్షన్ పైడిమాంబ ఆటో స్టాండ్‌కు చెందిన ఆటో డ్రైవర్లతో తాండ్ర పాపారాయుడు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో కంచిపాటి కాశీ విశ్వనాథ నాయుడు పాల్గొని ఆటో డ్రైవర్ల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆటో డ్రైవర్‌లకు వైఎస్సార్ వాహన మిత్ర పేరుతో సహాయం చేస్తున్నారని తెలిపారు. ఇంకా ఏమైనా సమస్యలుంటే

తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు పంపిణీ చేసారు.

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

విశాలాంధ్ర - జి.మాడుగుల: మండలంలో కొన్ని గ్రామాల్లో అల్లూరి సీతారామరాజు జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు పర్యటించారు. బీరం పంచాయతీ కోడాపల్లి గ్రామం నుంచి కొంతమంది కాంగ్రెస్‌లో చేరారు. కోడపల్లి గ్రామ పెద్దలు ఉల్లి కృష్ణారావు, కొండపల్లి కృష్ణారావు గ్రామస్తులకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో ముఖ్య నాయకులు మొట్టాడం బాలరాజు, గెమ్మెలి ప్రసాద్, మర్రి అప్పారావు, పాంగి రామకృష్ణ, గెమ్మెలి సింహాద్రి, మర్రి సూర్యనారాయణ, కొర్ర మోహన్, కొర్ర సుందరరావు, వంతల రవి, బాలు పాల్గొన్నారు.

మేడపై నుండి పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - పాయకరావుపేట: పట్టణంలోని పండరీపురంకు చెందిన పెదిరెడ్డి మాధవరావు (32) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు ఇంటిపై నుండి కిందపడి మృతి చెందినట్లు ఎస్సై జోగారావు తెలిపారు. ఇంటిపైన బాల్కనీలో తిరుగుతుండగా కళ్లు తిరిగి కింద పడ్డారని, తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. భార్య పెదిరెడ్డి గంగా శేష ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జోగారావు తెలిపారు.

కార్పొరేటర్ సొంత నిధులతో రహదారి మరమ్మతులు

విశాలాంధ్ర - పెదగంట్యాడ: 75వ వార్డుకు చెందిన సిద్దేశ్వరము, దుర్గవానిపాలెం, ధర్మాల వీధి, అయ్యన్న పాలెం, మొల్లివానిపాలెం, పాత అయ్యన్న పాలెం ముఖ్య రహదారుల్లో ఉన్న ప్యాచ్ వర్క్‌లను మూడు లక్షల రూపాయల వ్యయంతో 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మిబాయి చేయించడం జరిగింది. కార్పొరేటర్ భర్త విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి రోడ్డు పనులను దగ్గరుండి పర్యవేక్షించడం జరిగింది.

యువకుడు అదృశ్యంపై ఫిర్యాదు

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం మామిడిలోవ గ్రామానికి చెందిన బలిరెడ్డి సంతోష్ కుమార్ (35) అదృశ్యమైనట్లు తన తల్లి దేవుడమ్మ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బలి రెడ్డి సంతోష్ పదో తేదీన ఇంటి నుండి బయటకు వెల్లి అప్పటినుండి తిరిగి ఇంటికి రాలేదని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నది తన కుమారుడు వేములవలసలో పద్మ పూజిత ఆటో కన్సల్టెన్సులో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేస్తుండేవాడని పేర్కొంది. అప్పటినుండి పనిచేసిన ప్రదేశాల్లోనూ, స్నేహితులు, బంధువులు ఇల్ల వద్ద అడిగి చూడగా ఆచూకీ దొరకలేదు. ఫిర్యాదు మేరకు ఆనందపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసినవారు ఫోన్ నెంబర్ కు 9494180790 సమాచారం అందించగలరని పేర్కొన్నారు.

5జీ ఎక్సలెన్స్‌ని అందించే రెడ్‌మి 13 సీ 5 జీ

విశాలాంధ్ర - విశాఖ సిటీ: షవోమీ ఇండియా, భారతదేశంలో రెడ్‌మి 13 సీ సిరీస్‌తో తన స్మార్ట్‌ఫోన్ పోర్ట్‌ఫోలియోను విస్తరిస్తూనే, రెడ్‌మి 13సీ 5జీను ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. ఈ ఏడాది ప్రారంభంలో విడుదల చేసిన రెడ్‌మి 12 5జీ విజయాన్ని దృష్టిలో ఉంచుకుని, షవోమీ 5జీ వేగం మరియు అంతరాయం లేని అనుసంధానం కోసం ఈ కొత్త పరికరాన్ని తయారు చేసింది. దేశంలోని నూతన తరం ముందుకు దీనితో 5 జీ కోసం అందుబాటును మరింత ముందుకు తీసుకు వస్తోంది. రెడ్‌మి 13సీ సిరీస్ కేవలం స్మార్ట్‌ఫోన్ మాత్రమే కాదుటీ ఇది మార్పుకు ఉత్ప్రేరకం. ఈ పరికరం అత్యాధునిక సాంకేతికతతో సరసమైన ధరలో వినియోగదారులకు లభిస్తుంది.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం

విశాలాంధ్ర - చింతపల్లి : అంగన్వాడి ల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని గిరిజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి సాగిన చిరంజీవి అన్నారు. అంగన్వాడీల నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరిన సందర్భాన్ని పురస్కరించుకుని అంగన్వాడీలకు మద్దతుగా సోమవారం ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీల సమస్యలపై స్పందించి తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానని హామీలు గుప్పించి నేటికీ అమలుకు కార్యచరణ చేపట్టలేదని ఆయన మండిపడ్డారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీని మన రాష్ట్రంలో అమలు చేయాలని, మినీ అంగన్వాడి కేంద్రాలను మెయిన్ అంగన్వాడి కేంద్రాలుగా మార్చాలని, ఉద్యోగ విరమణ ప్రయోజనం ఐదు లక్షల రూపాయల వరకు పెంచాలని, ఆఖరి వేతనంలో 50% పెన్షన్ గా చెల్లించాలని, హెల్పర్లకు ప్రమోషన్ లో నిబంధనలు రూపొందించాలని, రాజకీయ జోక్యం అరికట్టాలని, సర్వీస్ లో ఉండి చనిపోయిన కుటుంబానికి ఉద్యోగ సదుపాయం కల్పించడంతోపాటు బీమా అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి ఉద్యోగ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాలని, వైయస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలన్నారు. 11 డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె పై చింతపల్లి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి ల సమస్యల పై ప్రకటన చేయకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో కే రాములమ్మ, అక్కమ్మ, అధిక సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

సర్పంచ్ పుష్పలత. ఆర్వి నగర్ వైద్యాధికారి రాజా రవీంద్రనాథ్ చౌదరి

విశాలాంధ్ర - చింతపల్లి : దేశమే ప్రధానం స్ఫూర్తితో దేశ నిర్మాణం కోసం నిరంతరం శ్రమించాలన్న ధోరణి ప్రతి భారతీయుడు మదిలో పాదుకుంటుంది అనే నినాదంతో మన సంకల్పం వికసిత భారత్ అనే కార్యక్రమంలో భాగంగా చింతపల్లి-3 సచివాలయం కార్యదర్శి కోరాబు శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, ఆర్వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రాజా రవీంద్రనాథ్ చౌదరి లు విచ్చేసి మన సంకల్పం వికసిత భారత్ 2024 క్యాలెండర్ ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూరం ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకునే బాధల నుండి మహిళలకు విముక్తి, పక్కా ఇంటిని కలిగి ఉండాలన్న కల నెరవేరింది. అన్నదాతల గౌరవానికి భరోసా, వంటింటి పొగ నుంచి మహిళలకు విముక్తి, జన ఔషధి కేంద్రాల ద్వారా చౌకధరలలో నాణ్యమైన మందులు పొందుట, పేదల ఆహార భద్రతకు హామీ వంటి పథకాలను ప్రజలతో పాటు ప్రభుత్వ అధికారులు అవగాహన కలిగి ఉండాలని వారు సూచించారు. రక్తహీనతతో బాధపడుతున్న రోగులు దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులను సంప్రదించి పరీక్షించుకొని, చికిత్స పొందుతూ నెలకు రూ.10 వేలు పొందాలన్నారు. అదేవిధంగా మొదటి కాన్పు గర్భిణీ స్త్రీకి రూ.6 వేలు, రెండవ కాన్పులో ఆడపిల్లకు జన్మనిస్తే రూ.6 వేలు చొప్పున అందించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బృహత్తర పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి సూపర్వైజర్ సిహెచ్ ప్రసాద్, సచివాలయం హెల్త్ కార్యదర్శి (ఏఎన్ఎం)లు కోపూరు విజయలక్ష్మి, దిబ్బ వెంకట రమణమ్మ, ఎంఎల్ హెచ్ పి లు లక్ష్మి, దీప్తి, హెల్త్ అసిస్టెంట్ సత్య రావు, మహిళా సంరక్షకురాలు వనగల రమణమ్మ, బాకూరు ప్రశాంతి, అగ్రికల్చర్ అసిస్టెంట్ చంద్రకళ, వెల్ఫర్ అసిస్టెంట్ సుమిత్ర, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో దట్టంగా కమ్ముకున్న మంచు..

దైనందిన కార్యకలాపాలకు ఇబ్బంది పడుతున్న మహిళలు

విశాలాంధ్ర - చింతపల్లి : మన్య ప్రాంతంలో శీతల గాలులు వీయడంతో పాటు మంచు దట్టంగా కమ్ముకోవడంతో దైనందిన కార్యకలాపాలకు ఈ ప్రాంతీయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సుదూర ప్రాంతానికి వెళ్లి ఊటనీరు తెచ్చుకునే గిరి మహిళలు ఒకవైపు ఉంచాలి మరో వైపు దట్టంగా కమ్ముకుని కురుస్తున్న మంచు కారణంగా ఎదురుగా ఉన్న వారు సైతం కనిపించని మంచు దుప్పట్లో మన్య ప్రాంతం ఉంది. దీంతో ఉదయం 11 గంటల వరకు సూర్య భగవానుడు మంచు తెరలను ఛేదించుకుని బయటకు కనిపించని పరిస్థితి. అయినప్పటికీ మన్య ప్రాంతంలో ప్రజలు సమయానుకూలంగా దైనందిన కార్యక్రమాలు చేసుకోక తప్పని పరిస్థితి. ఈ క్రమంలో శీతల వాతావరణం, మంచు దుప్పట్లో మన్య ప్రాంతం గజగజ వణుకుతున్నప్పటికీ గిరి మహిళలు సుదూర ప్రాంతంలో ఉన్న ఊట గెడ్డలకు వెళ్లి త్రాగునీరు తెచ్చుకుంటున్న దృశ్యం విశాలాంధ్ర కెమెరాకు చిక్కింది. ఈ ప్రాంతంలో పరిస్థితి ఈ విధంగా ఉండగా పర్యాటక ప్రియులు మాత్రం మన్యప్రాంత వాతావరణంలో ఆస్వాదించేందుకు మన్య ప్రాంతానికి క్యూ కడుతున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో శనివారం సాయంత్రం నుండే ఆంధ్ర కశ్మీర్ లంబసింగి ప్రాంతంలో పర్యాటకుల తాకిడి మొదలైంది. సోమవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సెలవు రావడంతో పర్యాటకులు ఆంధ్ర కశ్మీర్ తో పాటు మన్య ప్రాంతంలోని మిగిలిన పర్యాటక ప్రాంతాలకు పోటెత్తారు.

ఎస్ఐ పోస్టుకు అర్హత సాధించిన సీలేరు యువకుడు

విశాలాంధ్ర - సీలేరు : సివిల్ ఎస్సై పోస్టుకు సీలేరుకు చెందిన యువకుడు సెలక్ట్ అయ్యారు. సీలేరుకు చెందిన షేక్ జిలానీ 2023లో ప్రభుత్వం ప్రకటించిన సివిల్ ఎస్సై పోస్టులకు స్వతహాగానే ఇంటి వద్దనే శిక్షణ పొంది అర్హత సాధించాడు. షేక్ జిలానీ తల్లి తన చిన్నతనంలో రెండవ ఏటనే చనిపోవడంతో సీలేరులో ఉంటున్న అమ్మమ్మ పోషణలోనే ఉంటూ చదువుతున్నట్లు తెలిపాడు. ఒకటి నుంచి ఆరో తరగతి వరకు కాకినాడలోని మౌలానా అబ్బుల్ కలామ్ పాఠశాలలో చదివి అనంతరం సీలేరులో ఉంటున్న తన అమ్మమ్మ వద్దకు వచ్చి 7 నుంచి 10వ తరగతి వరకు సీలేరు కాన్వెంట్‌లో చదువుకున్నాడు. ఇంటర్ నాగార్జునసాగర్‌లోని ఏపిఆర్ జూనియర్ కళాశాల, డిగ్రీ కూడా నాగార్జునసాగర్ ఏపిఆర్ కళాశాలలో బిఎ విద్యాభ్యాసం కొనసాగించానని, అనంతరం 2022 సివిల్ ఎస్సై నోటిఫికేషన్ ప్రకటించడంతో స్వతహాగా ఇంటి వద్దనే ఎస్సై పోస్టుకు శిక్షణ పొందానని, తన అమ్మమ్మ పేదరికంలో ఉన్నప్పటికీ తన చదువులకు ఎంతో సహక రించడంతో అమ్మమ్మ ప్రోత్సహించడంతోనే తాము పట్టుదలతో ఎస్సై పోస్టుకి సెలక్టు అయ్యానని, అమ్మమ్మ ప్రోత్సాహం లేకుంటే తాను ఈ స్థాయికి వచ్చేవాడిని కాదని షేక్ జిలానీ విలేకర్లకు తెలిపారు.

రాయితీపై అందించే డ్రోన్లను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్ పుష్పలత

చింతపల్లి సచివాలయంలో డ్రోన్లు వినియోగం పై సిబ్బందికి అవగాహన

విశాలాంధ్ర - చింతపల్లి : గిరి రైతులకు కేంద్ర ప్రభుత్వం పంచాయతీ కేంద్రాల ద్వారా రాయితీపై అందిస్తున్న డ్రోన్ల ను గిరి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. స్థానిక పంచాయతీ కేంద్రం వద్ద సోమవారం డ్రోన్లు వినియోగంపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె డ్రోన్ల వినియోగంపై రైతులకు కల్పించిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ డ్రోన్లు ఖరీదు 6 లక్షలు రూపాయలు ఉండగా అందులో రైతులకు 40 శాతం రాయితీపై అందిస్తామన్నారు. రైతులు బ్యాంకు నుంచి రెండు లక్షలు రుణం పొందవచ్చునని మిగతా 1.50 డ్రోన్ తీసుకున్న రైతు బ్యాంకుకు చెల్లించవలసి ఉంటుందన్నారు. ఈ డ్రోన్ వలన సమయం ఆదా చేసుకోవచ్చని, ఎనిమిది నిమిషాలలో ఒక ఎకరం పిచికారి పనులు పూర్తి చేయవచ్చన్నారు. ఎరువులు, విత్తనాలు డ్రోన్ల ద్వారా చల్లు కోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆరవి నగర్ వైద్యాధికారి రాజా రవీంద్ర చౌదరి, డ్రోన్ల వినియోగంపై అవగాహన కల్పించే అధికారులు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలు నిరసన

విశాలాంధ్ర - యస్. రాయవరం : అంగన్వాడీ కార్యకర్తలు నిరసన కొనసాగు తుంది. సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు ఒంటి కాలు పై నిలబడి నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎం.అప్పలరాజు, ఎం. సత్యనారాయణ అంగన్వాడి యూనియన్ నాయకులు లక్ష్మీ, వరలక్ష్మి, రత్నం, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - యస్. రాయవరం : క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని ఎస్ రాయవరం తిమ్మాపురం, పెద గుమ్ములూరు, దార్లపూడి తదితర గ్రామాల ఉదయం నుండి చర్చికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెద గుమ్ములూరు చర్చిలో పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబురావు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

నిరాడంబరంగా విశ్వేశ్వర చంద్ర చూడ్‌దేవ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : జైపూర్ రాజు స్వర్గీయ మహారాజా విక్రందేవ్ వర్మ మనవడు, జైపూర్ సంస్థానం మహారాజు విశ్వేశ్వర చంద్ర చూడ్ దేవ్ జన్మదిన వేడుకలు నిరాడం బరంగా జరిగాయి. సోమవారం ఆయన 29 వ జన్మదిన వేడుకలు టౌన్‌లోని మోతీ మహల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండి తుల ఆశీర్వచనం పొందారు. అనంతరం నిరుపేదలకు నూతన వస్త్రాల వితరణ, అన్నసంతర్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర చంద్ర చూడ్ దేవ్ మాట్లాడుతూ మహారాజా విక్రందేవ్ వర్మ హాయంలో ఆంధ్ర యూనివర్సిటిని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఏయుకి భూములు ఇవ్వడంతో పాటు బిల్డింగ్ కట్టించిన విషయాన్ని గుర్తు చేశారు. విశాఖ పట్నం అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆంధ్ర యూనివర్సిటీకి తమ వంతు సేవల అందిస్తామన్నారు. కార్యక్రమంలో మహారాణి సారిక దేవి, కిషన్ రాథోడ్ సంస్థానం ఉద్యోగులు పాల్గొన్నారు.

అయోధ్య భవ్య రామ మందిరం అక్షింతల వితరణ

విశాలాంధ్ర - భీమిలి : అయోధ్య భవ్య రామ మందిరం అక్షింతల వితరణ కార్యక్రమంలో బాగంగా అయోధ్య రామ మందిర అక్షింతలు ఈనెల 17 వ తేదీన భీమిలి నెహ్రూరా స్కూల్ వద్ద నున్న రామాలయానికి వచ్చిన వాటిని రాముని పాదాల వద్ద వుంచి ప్రతీ రోజూ హనుమన్ చాలీసా, రామ నామ మంత్రం జపించి ఈరోజు ఆ అక్షింతలను శోభా యాత్ర నిర్వహించి భీమిలి లో వున్న అన్ని దేవాలయాలకు చేర్చడం జరిగింది. వీటిని ఆహ్వాన పత్రిక, రాముని చిత్ర పటం తో పాటు భీమిలి లో వున్న సుమారు 5 వేల కుటుంబాలకు ఇంటింటికి వచ్చి జనవరి 1 వ తేదీ నుండి అందజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రామ భక్తులు కంటుభుక్త రామానాయుడు, శ్రీ అంజనేయ స్వామి దేవాలయం పంతులు వంశీ గారు, రామాలయం పంతులు గారు, మల్లిక్ గారు, ముమ్మిడిశెట్టి సత్యానందు గారు, సూరి బాబు గారు, పోలుబోతు విజయ, పల్లా భరత్ కుమార్, నల్లి సత్యం, బడే విజయ్ కుమార్, చెన్నా రాము, జొన్నలగడ్డ సాయి ప్రవీణ్, కంటుభుక్త శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యధేచ్ఛగా అక్రమ కలప రవాణా ...

చోద్యం చూస్తున్న అటవీశాఖ అధికారులు

విశాలాంధ్ర - దేవీపట్నం : తూర్పు ఏజన్సీ రంప చోడవరం డివిజన్ లో అక్రమ కలప రవాణా గత రెండు నెలలుగా యథేచ్ఛగా సాగు తుంది. దేవీపట్నం మండలంలోని గోకవరం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోకొచ్చే దండంగి పోతవరం పోశమ్మ గండి చిన్నారిగండి అటవీ ప్రాంతం నుంచి మారుజాతి కలపను అక్రమార్కులు యథేచ్ఛగా తరలించేస్తుంటే నిఘా తో అటవీ సంపదను కాపాడాల్సిన అటవీ శాఖ అధికారులు అక్రమార్కులతో చేతులు కలిపి విలువైన అటవీ సంపదను మైదాన తరలించేస్తున్నారు .ఏటా పుగాకు బేరన్ సీజన్ కోసం భారీ ఎత్తున కలప రవాణా ను వ్యాపారులు అటవీశాఖ అధికారుల అండదండలతో తరలించేయటం పరిపాటి. ఏటా డిసెంబర్ నుంచి మార్చి నెలాఖారు వరకు కోట్లాది రూపాయల అటవీ సంపద మైదాన ప్రాంతాలకు వ్యాపారులు తరలించేస్తారు. అంటే అతిశయోక్తి కాదు. సీజనల్ గా సీతానగరం కోరుకొండ గోకవరం వంటి ప్రాంతాలకు ఈ కలప అక్రమ రవాణా విరివిగా సాగుతుంది. ఈ వ్యవహారంలో కోట్లాది రూపాయలు చేతులు మారటమే కాదు. అటవీశాఖలో కింద స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు కాసుల పంట గా ఉంటుందనే గుసగుసస్లు ఎక్కువగా వినిపిస్తాయి. సీజనల్‌గా ఈ సీజన్ కోసం అటవీశాఖ అధికారులు ఎదురు చూస్తారు. అనటం అతిశయోక్తి కాదు.పోలవరం ముంపుతో ఖాళీ అయినా గ్రామాలలో ఈ అక్రమ కలప రవాణా నిత్యకృత్యముగా సాగుతుంది. ఇప్పటికైనా సంభందిత అధికారులు అక్రమ కలప రవాణా ను నిరోధించాలని పలువురు కోరుతున్నారు.

ద్విచక్ర వాహనం.. ఐసర్ వ్యాన్ డీ...ముగ్గురుకి తీవ్ర గాయాలు

108 వాహనంలో చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలింపు

విశాలాంధ్ర - చింతపల్లి : ద్విచక్ర వాహనం.. ఐసర్ వ్యాను ఢీకొన్న ఘటనలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలోని పెద్దగెడ్డ మలుపు వద్ద సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే మండలంలోని కిటుముల పంచాయతీ జాజులపాలెం గ్రామానికి చెందిన మర్రి మధు, పాంగి రాము, పాంగి సుధాకర్ లు చింతపల్లి నుంచి స్వగ్రామానికి వెళ్తుండగా నర్సీపట్నం నుండి చింతపల్లి వస్తున్న ఐసర్ ఫ్యానును పెద్దగెడ్డ మలుపు వద్ద బలంగా ఢీ కొట్టడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. వ్యాన్ డ్రైవర్ 108 వాహనానికి సమాచారం అందించారు. అటుగా వస్తున్న బీఎస్పీ నాయకుడు సుర్ల అప్పారావు సంఘటన పై స్పందించి వివరాలు తెలుసుకొని బాధిత కుటుంబాలకు సమాచారం అందించడంతో పాటు విషయం తెలుసుకుని హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్న 108 వాహనంలో క్షతగాత్రులను ఎక్కించేందుకు సహకరించి బాధితులను చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో క్షతగాత్రులకు వైద్యాధికారిణి రుక్మిణి పరీక్షించి ప్రథమ చికిత్స అందించారు. క్షతగాత్రుల పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య సేవల నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలిస్తున్నట్లు ఆమె తెలిపారు.

లంకపాకల గ్రామంలో శరవేగంగా సాగుతున్న సిమెంట్ రహదారి నిర్మాణ పనులు

కొమ్మంగి సర్పంచ్ లక్ష్మి, ఎంపీటీసీ రూతు

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని కొమ్మంగి పంచాయతీ లంక పాకలు గ్రామంలో ఎట్టకేలకు మంజూరైన సిమెంట్ రహదారి నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆ పంచాయతీ సర్పంచ్ పాంగి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు జర్త రూతు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి లంకపాకల గ్రామం సందర్శించిన సమయంలో గ్రామస్తులు అడిగిన రహదారి సమస్యను దృష్టిలో ఉంచుకొని 15 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడమే గాక మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 5 లక్షల రూపాయలతో గ్రామంలో సుమారు 460 మీటర్ల సిమెంట్ రహదారి నిర్మాణానికి కృషి చేయడం అభినందనీయం అన్నారు. ఈ నిర్మాణ పనులు ప్రస్తుతం శర వేగంగా సాగుతున్నాయని, త్వరలోనే పనులు పూర్తి చేసేందుకు తమ వంతు కృషి చేస్తున్నామని ఈ సిమెంట్ రహదారి నిర్మాణంతో గ్రామంలో కొంతవరకు రహదారి సమస్య పరిష్కారం అయినట్లేనని, ఎమ్మెల్యే తో పాటు అధికారులు మరింత చొరవ తీసుకొని మిగిలిన వీధులలో కూడా సిమెంట్ రహదారి ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

ఉద్యోగులకు 15 విలువైన కార్లు, ఉచిత గ్లోబల్ టూర్ ప్యాకేజిని అందచేసిన ఎవల్యూటిజ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : విశాఖపట్నంకు చెందిన ఐటి ఆధారిత సేవలు ఉత్పత్తుల కంపెనీ ఎవల్యూటీజ్, వినూత్న సాంకేతిక పరిష్కారాలలో అగ్రగామి . 2011లో భారతీయ టెక్కీలచే స్థాపించ బడిన ఎవల్యూటీజ్ కార్ప్, చికాగో లోని ఒక ఐటీ కన్సల్టింగ్ కంపెనీ ప్రధాన కార్యాలయం కలిగి ఉంది. దీని భారతీయ కార్యకలాపాలు 2013లో విశాఖపట్నంలో ప్రారంభమయ్యాయి, తర్వాత హైదరాబాద్, నోయిడా, బెంగుళూరు మరియు పూణేలో ఒక డెవలప్‌మెంట్ సెంటర్‌లో దాని కార్యాలయాలను విస్తరించింది. ఎవల్యూటీజ్ తన విజయవంతమైన భారతీయ ప్రయాణంలో 10వ సంవత్సరాన్ని విశాఖపట్నంలో జరుపుకుంది మరియు అట్టహాసంగా అన్‌మేజ్ 2023 ఈవెంట్‌ను (డిసెంబర్ 22 నుండి 24 వరకు) నిర్వహించింది. ఎవల్యూటిజ్ ఈ దశబ్దకాలంలో అసాధారణమైన మైలురాళ్ళను సాధించిన సందర్భంగా, కంపెనీకి ప్రశంసనీయమైన ఐదు సంవత్సరాలను అంకితం చేసిన క్రమశిక్షణ కల్గిన ఉద్యోగులకు 15 బ్రాండ్-న్యూ కార్లను మరియు సెలవుతో కూడిన ఉచిత అంతర్జాతీయ టూర్ ప్యాకేజిని అందించింది.

పాదయాత్రను విజయవంతం చేయండి : గవిరెడ్డి రామానాయుడు

విశాలాంధ్ర - చీడికాడ : ఈ నెల 27 బుధవారం నుండి మాడుగుల చీడికాడ మండలలో నిర్వ హించు పాదయాత్ర శంకరం గ్రామం నుండి ప్రారంభం అవుతుందన్నారు. ఈయాత్రను జయప్రదం చేయాలని మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు అన్నారు. మండలంలోని అప్పలరాజుపురం గ్రామంలో మాడుగుల చీడికాడ కు చెందిన టిడిపి ముఖ్య కార్య కర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారుగత ఎన్నికల్లో సర్పంచులు ఎంపీపీలు జడ్పీటీసీలలో టిడిపి ఉండాలన్న ఉద్దేశంతో తాను నియోజకవర్గ ఇంచార్జిగా లేనప్పటికీ కష్టపడి పని చేశానన్నారు. పార్టీకి గ్రామస్థాయి నాయకులు పునాదులన్నారు ఘాట్ రోడ్ నుండి వడ్డాది ఘాట్ రోడ్ నుండి కింతలి రహదారులు అస్తవ్యస్తంగా ఉన్న ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమన్నారు తను నిర్వహించు పాదయాత్రలో అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు టిడిపి మండల అధ్యక్షుడు పోతల చిన్నమనాయుడు మాజీ ఎంపీపీలు పుప్పాల అప్పలరాజు పోతల రమణమ్మ బొబ్బది తాతారావు గండి ముసలినాయుడు ఒంద్రు కృష్ణ మరువాడ ఈశ్వరరావు రమణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు మండల తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ ఆధ్వర్యంలో సిఎస్ఐ, జెపిఎస్ చర్చిల వద్ద క్రిస్టమస్ సందర్భంగా క్రిస్టియన్స్ సోదరులకు తెలుగుదేశం, జనసేన మండల కమిటీలు శుభాకాంక్షలు తెలిపారు. దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, లోకేష్ బాబు రానున్న కాలంలో ప్రభుత్వం వచ్చి మంచి పరిపాలన ప్రజలకు అందించాలని సిఎస్ఐ చర్చి, జెపిఎస్ చర్చిలో పాస్టర్స్‌తో ప్రార్థనలు జరిపించారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండల దేశం పార్టీ అధ్యక్షులు ఇలా చిన్నారెడ్డి, కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర రావు, ఓబులేని నరసింహారావు, ఆకోజు నూకాచారి, ఉపాధ్యక్షులు పొదిలినేని రామారావు, పసుపులేటి సల్మాన్ రాజు, ముత్యాల శ్రీరామ్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మడివి రాజు, తీగల రవి, కన్నారావు, దుర్గారావు, మహిళా నాయకురాలు తీగల కవిత పాల్గొన్నారు.

యేసుక్రీస్తు అందరికీతోడై ఉన్నాడు : బిషప్.డా.కె.ఆర్.సింగ్

విశాలాంధ్ర - కొమ్మది : పరదేసిపాలెం, బోయపాలెం నేతన్య చర్చిలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. యేసుక్రీస్తు ప్రేమ, సహనము, సాత్వికములే ప్రపంచమును సరైన దారిలో పెడుతుందని నేతన్య సంస్థల అధ్యక్షులు బిషప్. డా.కె.ఆర్.సింగ్ అన్నారు. విశాఖలోని పరదేసిపాలెం, బోయపాలెం నేతన్య చర్చిలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పవిత్రమైన రోజున ప్రత్యేక ప్రార్థనలు చేయడానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా జరిగిన ఆరాధన ప్రార్థనల్లో పాల్గొన్న బిషప్.డా.కె.ఆర్. సింగ్ మాట్లాడుతూ దేవుడు అందరికీ తోడై ఉన్నాడు భయపడకు అని సందేశం ఇచ్చారు. అందరిని పక్షపాతం లేకుండా ప్రేమిస్తున్న దేవుడన్నారు. దేవుడు శరీరధారిగా భూమి మీదకి రావడమే దైవ సందేసమన్నారు.. ఎటువంటి తారతమ్యం లేకుండా విద్యాహీనులకు, విద్యావంతులకు, ధనవంతులకు, బీదలకు, అందరియెడు సమానమైన దేవుని ప్రేమను చూపించడమే క్రిస్మస్ అని అన్నారు. క్రిస్మస్ శుభములు అందరికి కలుగాలని ప్రార్థనలు చేసారు..

జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకు అత్యధిక దరఖాస్తులు

జిల్లా కలెక్టర్ డా ఎ.మల్లిఖార్జున

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించే ఇళ్లస్థలాల కోసం గత నెల 23న ప్రారంభమైన ఆన్ లైన్ పోర్టల్ ద్వారా విశాఖ జిల్లాకు సంబంధించి ఇప్పటి వరకు 546 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ డా ఎ మల్లిఖార్జున ఒక ప్రకటనలో తెలిపారు. 2024 జనవరి 6 తో గడువు ముగుసు్తన్నందున, అర్హులైన జర్నలిస్టులందరూ అన్ లైన్ ద్వారా ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలం కేటాయించడానికి రాష్ట్ర ప్రభు త్వం కృత నిశ్చయంతో ఉందని ఆయన పేర్కొన్నారు. వివిధ మీడియా సంస్థల్లో పనిచేస్తూ అక్రిడిటేషన్ కార్డు కలిగిన అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించేందుకు ఇప్పటికే ప్రభుత్వం జీవో నంబర్ 535ను జారీ చేసిందని తెలిపారు. వచ్చిన ధరఖాస్తులన్నింటిని జీవోలో పేర్కొన్న నిబంధనల మేరకు జర్నలిస్టుల వివరాలను, జర్నలిస్ట్‌గా వారి వృత్తి అనుభవాన్ని సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పరిశీలించిన అనంతరం ప్రాథమికంగా ధృవీకరించి అర్హులైన జర్నలిస్టుల జాబితాను తదుపరి వెరిఫికేషన్ కోసం జిల్లా స్థాయి కమిటికి సమర్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలో జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు అయిందని, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి ఛైర్ పర్సన్ గా, జిల్లా కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, డీఐపీఆర్వో, ముగ్గురు జర్నలిస్టులు (1) కె. రాఘవేంద్ర రెడ్డి, బ్యూరో చీఫ్, సాక్షి (2) వి.కమలాకర రావు, స్పెషల్ కరస్పాండెంట్, ది హిందు (3) ఎన్. రవిచంద్ర, బ్యూరో చీఫ్, ఎన్ టీవీ సభ్యులుగా జిల్లా స్థాయి కమిటి ఏర్పాటు జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు గుర్తించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభించిందని తెలిపారు. కమిటి వెరిఫికేషన్ చేసిన అనంతరం పూర్తిస్థాయిలో ఇళ్ల స్థలాలకు అర్హులైన జర్నలిస్టుల తుది జాబితా రూపొందించడం జరుగుతుందన్నారు. అక్రిడేటెడ్ జర్నలిస్టులకు కేటాయించే ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వ విలువ ప్రకారం 60 శాతం ప్రభుత్వం, 40 శాతం జర్నలిస్టులు చెల్లించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.